# చిదంబర రహస్యం

కోట నరసింహమూర్తి

**నేను** స్టేషన్ చేరుకొనేసరికి రైలు వచ్చి ప్లాట్‌ఫారం మీద నిలబడింది. బుకింగ్ ఆఫీసు మూసివుంది. బండి వచ్చిన తరవాత టిక్కెట్లు ఇవ్వరట. నాలో కంగారెక్కువైంది.

కూలివాడు బెడ్డింగు, సంచి తీసుకెళ్లి, ఒక మూడవతరగతి కంపార్టుమెంటులో పెట్టి అక్కడే నుంచున్నాడు.

బుకింగ్ క్లార్కుని వెతికి పట్టుకొనేటప్పటికి రైలు 'తొందరగా రావాలి సుమా!' అన్నట్లు కూత పెట్టింది. బుకింగ్ క్లార్కుని బతిమిలాడి, తిట్లు తిని, రెండణాలు ఎక్కువ చెల్లించుకొని నర్సరావు పేటకు టిక్కెట్టు తీసుకొని ఉరుకులు పరుగులతో బండి దగ్గరకొచ్చా.

కూలివాడి పేచీ-పావలా ఇస్తే చాలదంటాడు.

బండి మళ్లా కూతపెట్టింది. తప్పదన్నట్టు యింకో రెండణాలు యిచ్చుకొని పెట్టిలోకి ఎక్కటానికి ప్రయత్నించాను. జనం అపరిమితంగా వున్నారు. బండి కదలబోతోంది. బండి కదిలింతరవాత ఎక్కటమంటే మా చెడ్డభయం! నా పరిస్థితి గమనించారల్లే వుంది. జాలి తలచి లోపలికి పోవటానికి చోటు యిచ్చారు. లోపలికి వెళ్లి ఒక మూల చోటుచేసుకొని కూర్చున్నా.

స్టేషన్ వదలి రైలు నెమ్మదిగా కూనిరాగాలు తీస్తూ నడుస్తోంది. పచ్చటి పైరుచేలు ఒయ్యారంగా ఊగుతూ పాడుకుంటున్నాయి. ఆ పాటకు నేను వడ్డ.పాట్లు మరిచిపోగలిగా. గొడ్డు కట్టుదాటి యింటి వేపుగా మళ్లుతుంటే నా దారికడ్డమొస్తారా అన్నట్లు రైలు భీకరంగా గర్జిస్తోంది.

పాలబిందెలతో పెట్టె సగం నిండింది. పొరుగూరు వెళ్లిన కాయగూరల బేరగాళ్లు గంపలు ముందు పెట్టుకొని కావడిబద్దలు బల్లలమీద పెట్టి చుట్టలు ముట్టించి కూర్చొని, ఆ రోజు అమ్మకాలు చూసుకుంటూ, అమ్మలక్కల వింత బేరాల గురించి ముచ్చటించుకుంటున్నారు. వీళ్లను తోసుకుంటూ తిట్లు తింటూ బిచ్చగాళ్లు "సద్గురుని సేవ సామాన్యమటోయీ"; "ఓరోరి రావణుడా... ఒళ్లు పొగరేలనురా"; "సూడసక్కని సిన్నది..." ఇత్యాది పాటలతో కూర్చొన్నవాళ్ల కాళ్లు తొక్కుకుంటూ అడుక్కుంటున్నారు. రైలు వెళ్లుతున్నదీ, ఆగిందీ ఎవ్వరికీ (దిగాల్సినవాళ్లకు తప్ప) అంతుపట్టకుండా వుంది (బండి వేగం అట్లా వుంది).

"వేరుసెనగకాయలు వేడి వేడి..."

"కాలక్షేపం బఠానీలు!"

"వడ్లపూడి నారింజ... పండ్ల పొగరణగాలి!"

ఇత్యాది కేకలు... బుట్టలు పుచ్చుకొని కిటికీలోంచి ఎవరి లెక్కా లేకుండా బేరగాళ్లు ప్రవేశిస్తున్నారు. టిక్కెట్టు కలెక్టరు రెండు-మూడుసార్లు రావటానికి చూశాడు. కాని యెందుకనో మళ్లా వెళ్లిపోయేవాడు (లేకపోతే పరాభవం మాట అటుంచి యింటికి సక్రమంగా చేరుకోలేడని యిదివరకు పని చేసినవాళ్లు సలహా యిచ్చారని వినికిడి).

రైలు గుడివాడ చేరింది. ముప్పాతిక మూడుపాళ్లు యీ జనం దిగిపోయారు. నూతనవాతావరణం ప్రారంభమైంది. నేను బెడ్డింగు భద్రంగా పైనపెట్టి తువాల పరుచుకు సంచీకానుకు కూర్చున్నా. ఈ వాతావరణం వల్ల నాకు కొంత బరువు దించేసుకున్నట్లనిపించింది. ఊపిరి సాఫీగా పీల్చుకోగలిగాను. నర్సరావుపేట దాకా యిదివరకు మల్లేనే వుంటే...? అనిపించింది. భగవంతుడు అట్లాకాక తన కరుణాకటాక్షవీక్షణాన్ని నామీద ప్రసరింపజేసినందుకు మా అమ్మతో చెప్పి ఒక కొబ్బరికాయ కొట్టిద్దామనుకున్నా. బండిలో ఎక్కువభాగం ప్రయాణికులు వుండటం వల్ల (యిదివరకు యెక్కినవాళ్లు ప్రయాణికులు కాదనటం లేదు సుమండీ!) కొంచెం చీకటి పడటంవల్ల గల్లంతు అంతగా లేదు. బండి సక్రమంగా సాగిపోతోంది.

నా యెదురుగా వున్న బల్లపైన ఒకాయన బెడ్డింగు పరుచుకుని కూర్చున్నాడు. మనిషికి దగ్గరదగ్గరగా ముప్పైఏండ్లు వుంటాయి. నల్లకళ్లద్దాలు పెట్టాడు. కమ్మని కంపు కొట్టే సిగరెట్టు ముట్టించి ఆంగ్లపత్రిక తిరగేస్తున్నాడు.

బండి దగ్గరదగ్గరగా యెనిమిదింటికి బెజవాడ చేరింది. ఆ నల్లద్దాలాయన "ప్లీజ్ కొంచెం చూస్తూ వుండండి. ఒక టెన్ మినిట్సులో వస్తా"నన్నాడు. సరేనన్నాను. నాకూ కొంచెం దిగి కాఫీ తాగివద్దామని వుంది. ఆ మహానుభావుడు రాలేదు. చాలామంది ఎక్కుతున్నారు. నేనూ దిగితే ఈ స్థలం కూడా దక్కుతుందనే నమ్మకం లేదు. ఇద్దరు ముగ్గురు అతని బెడ్డింగు మీద కూర్చోటానికి ప్రయత్నించారు. కాని, అతికష్టం మీద వాళ్లని వారించగలిగాను. పోలీసువాళ్ల ఒత్తిడికూడా కొంచెం కలిగింది. ఏదో పని వున్నట్టు "నువ్వెక్కడికి వెళ్తున్నావ్? యీ పెట్టె యెవరిది?" యిత్యాది ప్రశ్నలతో ప్రతివాళ్లూ ప్రాణాలు తీస్తున్నారు.

నాకేమీ అర్థం కాలా. బయటవున్న పెట్టెల్ని కూడా కొన్నిటిని పరీక్షిస్తున్నట్లు గమనించా. ఈ మధ్య ద్రావకాలూ, నల్లమందు యిత్యాదులు దొంగతనంగా తెస్తున్నారని తెలిసింది. ఆ బాపతు అయివుంటుందని భావించా.

ఎట్లాగైతేనేం, పరీక్షలన్నీ నెగ్గి బండి బయలుదేరింది.

కదులుతున్న బండిని ఎవరో అమ్మాయి పెద్ద ట్రంకు నెత్తిన పెట్టుకు ఎక్కింది. దాదాపు ఇరవై సంవత్సరాల వయస్సు వుండచ్చు. అన్ని విధాలా చక్కని శరీరం అంటే వర్ణన పూర్తి అవుతుందని భావిస్తా. అంత లావు పెట్టె పట్టుకు

ఈ కథను ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక 8.4.1953 సంచికలో ప్రచురించాము

ఎట్లా ఎక్కగలిగిందో? నాకు యిప్పటికీ అయోమయంగానే వుంది.

నా యెదురుగా కూర్చునే ఆయన కూడా ఆమె వెనక ఎక్కాడు. పెట్టె పై బల్లమీద పెట్టటానికి సాయంచేసి వచ్చి కూర్చొని "క్షమించాలి. మీకు చాలా శ్రమ కలిగించాను" అన్నాడు.

నేను "ఆ... పరవాలేదు" అని మాత్రం అనగలిగాను.

ఆ అమ్మాయి ఆయన వంకే చూస్తోంది.

ఆయన తన నల్లద్దాల కళ్లజోడు తీసి చేత్తో పట్టుకుని ఆ అమ్మాయిని చూసి అదో విధంగా నవ్వి ఒక పక్కకు జరిగి "కూర్చోండి, పరవాలేదు" అని పక్కనున్న ఆంగ్లపత్రిక తీసి చదివేవాడిలా పోజు పెట్టాడు.

నాకు ఇదంతా చూస్తే ఒక విధమైన జుగుప్స అనండి, మరేమైనా అనండి, కలిగింది. నిజం చెప్పద్దూ? ఎందుకంటారేమో! ఆ అమ్మాయి యీయనకు యిదే మొదటే పరిచయమైనట్లు వాళ్ల ముఖాలే చెపుతున్నాయి.

అటువంటప్పుడు నేను అతనికంటే మూడు-నాలుగేండ్లు చిన్నవాణ్ని. అతని కంటె అందంగా వుంటాననే నా నమ్మకం. అయితే, చాలా దూరం నుంచి రావటం వల్ల రైలు బొగ్గుకణాలు నా బట్టల మీదా, ముఖం మీదా పడి కొంత మార్పు నా ముఖం మీద కలిగివుండచ్చు. నాకు అలాంటి నల్లద్దాల జోడు లేకపోయినా కళ్లకు జోడు వుంది. నేనూ ఇంగ్లీషు చదువుకున్నవాణ్నే. కాకపోతే రైల్లో యింగ్లీషు పత్రిక చదవటం లేదు. దాని బదులు 'ఆంధ్రప్రభ' వారపత్రికలో 'సినీతార దుర్మరణం' సీరియల్ చదువుతున్నా. ఆమె అట్లా నన్నే చూస్తే చోటు యివ్వకపోయానా? మీతో కనక అంటున్నా. ఏమీ అనుకోకండి. సామాన్యంగా ప్రతి ప్రయాణికుడికీ-అందులో నా స్థానంలో వున్నవాడికి యిటువంటి ఉద్దేశం తప్పక కలుగుతుందని నా నమ్మకం. సరే, అదంతా పోనీండి. ఆ అమ్మాయి ముసిముసినవ్వులతో అతని ఆహ్వానాన్ని అందుకొని అతని పక్కగా కూర్చుంది. అతనూ తృప్తిగా ఊపిరి పీలుస్తున్నట్లు గ్రహించి, నా వంక చూస్తారేమోనని పుస్తకంలోకి చూస్తున్నా... ఒక కన్ను వాళ్లమీదే వుంచి.

బండి మంగళగిరి స్టేషన్‌లో ఆగి మళ్లా కదిలింది. బండి కుదుపులకు వాళ్ల భుజాలు రాసుకుంటున్నాయి. నా ఒళ్లు... పోనీండి, యెందుకొచ్చింది?

ఆయన నిమ్మళంగా సంభాషణ సాగించాడు. వాళ్లు యెంత నిమ్మళంగా మాట్లాడుకుంటున్నా నాకు వినబడుతూనే వుంది. మిగతా ప్రయాణికులకీ గొడవ పట్టనట్టుంది. ఎవ్వరూ అంత శ్రద్ధగా గమనించటం లేదు. వాళ్ల ముఖావానికి వీళ్లు భార్యాభర్తలనో, లేక యిటువంటివి రైళ్లలో సహజమనో, మరేవి కారణమో ఊహించుకోలేకపోయాను.

ఆయన "ఎందాకా?" అని ప్రశ్నించాడు.

ఆవిడ నవ్వుతూనే "గుంటూరు. మీరు?"

ఆయన సమాధానంగా ఒక అభినయపూర్వకమైన నవ్వు విసరి 'నేనూ అక్కడికే!' అని అర్థం కల్పించాడు.

ఆమె 'ఆహా!' అన్నట్లు కొంటెగా చూసింది.

ఇంతలో "పెడ్లపూడి నారింజ..." కేక వినపడి మా దగ్గరకు వచ్చింది బుట్టతో.

ఆయన బేరమాడకుండానే రెండు కాయులు కొని, ఒకటి ఒలిచి సగం ఆమెకిచ్చి, ఒక తొన నా ముఖాన పారేసి మళ్లా బాతాఖానీ మొదలుపెట్టాడు, నన్ను ఆ తొనతో సంతోషపడమన్నట్లు.

నాకు ఒళ్లు మండుతోంది. పుస్తకంలోకి చదువుదామని చూశా. ఒక బొమ్మ కింది "భావనారాయణ హత్య చేయబడి అట్లాగే కుర్చీలో కూలబడివున్నాడు" అని వుంది. హరినారాయణా? భావనారాయణా? అని ఆలోచన కలిగింది. కాని వాళ్ల సంభాషణ వినమని నా మనస్సు తొందర పెట్టటం వల్ల పేజీ తిప్పి వాళ్లవైపు చూశాను. చిత్తం శివునిమీదా భక్తి చెప్పుల మీదా. మరి ఏం చేసేది?

"ఏమండీ!"

ఏమిటన్నట్లు చూశాడాయన ఆమెలోకి.

"తొందరలో టిక్కట్టు కొనలేదు..."

"భయం లేదు. నేనున్నాగా?"

"ఎందుకు లెండీ? వచ్చే స్టేషనులో టిక్కెట్టు తెచ్చుకుంటా... కాస్త ఆ పెట్టె చూస్తూ వుండండి."

"బండి ఎక్కువ సేపాగదక్కడ. అయినా యీ కాస్త దానికెందుకంత భయం?"

"ఎందుకైనా మంచిది!"

"పరవాలేదు. అంతగా అయితే ఎక్స్‌ట్రా ఛార్జి యిద్దాం."

మాటలు ఆగిపోయాయి. ఒకరినొకరు చూసుకుని నవ్వుకుంటున్నారు.

బండి ఆ స్టేషన్ పేరేదో మరిచా... ఆ స్టేషన్‌లో ఆగింది. ఒక సూటాయన, ఒక సర్కిల్ యిన్‌స్పెక్టరు, యిద్దరు కాన్‌స్టేబుల్స్ ఎక్కారు. ఆ అమ్మాయి కాలకృత్యానికి వెళ్లొస్తానని చెప్పి వెళ్లింది.

బండి కదిలింది.

సర్కిల్ పెట్టెలన్నీ చూస్తున్నాడు. ఒక్కొక్క పెట్టే ఎవరిదని అడుగుతున్నాడు. అనుమానమొస్తే విప్పి చూస్తున్నాడు. మూటలు కూడా. నా దగ్గరికొచ్చాడు. ఏమీ లేవు. పైనున్నపెట్టె చూశాడు.

"ఎవరిది యీ పెట్టె?"

ఆ అమ్మాయి లేదు.

సర్కిల్ మళ్లా "ఎవరిదయ్యా యిది?" అన్నాడు.

నా యెదురుగా వున్నాయన తల పైకెత్తి "నాదే!" అన్నాడు.

నాకు ఆశ్చర్యమేసింది. ఏమిటో ఆ సొంతం? నాకర్థం కాలేదు. ఆ మాటలో ఏ సంకోచమూ, ఏ జంకూ లేవు.

'ఓరి పిడుగా!' అనుకున్నా...

సర్కిల్ తాళం తియ్యమన్నాడు.

"తాళం చేతులు మా ఆడవాళ్ల

## ముంబయి హీరో దక్షిణాదికి!

ప్రముఖ దక్షిణాది దర్శకుడు ప్రియదర్శన్‌కు బాలీవుడ్ హీరోలను ఎలా తన మలయాళచిత్రాల్లో నటింపజేసుకోవాలో బాగా తెలుసు. బాలీవుడ్ తారామణులు టబూ, పూజాబత్రాలైతే ఆయన చిత్రాల్లో తరచూ నటిస్తుంటారు. 'చంద్రలేఖ'లో అనిల్‌కపూర్ ఓ హాస్యపాత్ర చేశాడు. ఇప్పుడిక ఆక్షన్‌హీరో సునీల్‌శెట్టి వంతు అయింది. ప్రియదర్శన్ చిత్రం 'కాక్కాకుయిల్'లో సునీల్‌శెట్టి చేశాడు. కేరళలో జనాన్ని ఈ చిత్రం బాగా ఆకట్టుకుంది. ఇప్పుడు సునీల్ ఓ తమిళచిత్రంలోనూ చేస్తున్నాడు. మరి దక్షిణాదిలో మరిన్ని చిత్రాల్లో చేస్తాడో ఏమో, ఎవరికి తెలుసు?

ఎస్.





# విటమిన్ 'ఎ' ప్రాధాన్యత

రేచీకటి తొలగించి, కంటి చూపు మెరుగువరచడంలో విటమిన్ 'ఎ' ప్రాధాన్యత మనందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడిది మరో కొత్త అవతారంతో మానవాళికి మరింత మేలు చేయనుంది. విటమిన్ ఎ కంటిలోని రెటీనా పాడిబారకుండా నిరోధించడంతోపాటు అభివృద్ధి చెందుతున్న దేశాలలో శిశు మరణాలను కూడా అరికడుతుందని అమెరికన్ శాస్త్రవేత్తలు ఇటీవల కనుగొన్నారు.

బ్రిటీష్ మెడికల్ జనరల్ లాన్‌సెట్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం శిశువుల్లో విటమిన్ 'ఎ' లోపం ఒక సమస్యగా తయారయ్యింది. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంది. సాధారణంగా శరీరం విటమిన్-ఎ పదార్థాన్ని కాలేయంలో భద్రపరుస్తుంది. ఆరు నెలలలోపు వయసున్న శిశువుల్లో 90 శాతం మందికిపైగా కాలేయంలో ఈ పదార్థం ఎంత మాత్రం లేదని పరిశోధకులు గుర్తించారు. బాల్టిమోర్‌లోని జాన్ హాప్కిన్స్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ పబ్లిక్ హెల్త్‌కు చెందిన శాస్త్రవేత్తలు జాన్ హెచ్, హాఫెరీ, ఎమిరైస్, అమెరికాలోని ఒక ఆసుపత్రిలో మూడు నెలలలోపు వయసున్న శిశువులను పరీక్షించి వారందరికీ విటమిన్-ఎ లోపమున్న కాలేయాలున్నట్లు నిర్ధారించారు.

సాధారణంగా ప్రతీ శిశువు ఎంతో కొంత విటమిన్ ఎ నిల్వతోనే జన్మిస్తుంది. అయితే పుట్టిన తర్వాత శిశువుకు ఈ పోషక పదార్థం అదనంగా అవసరమవుతుంది. మొదటి ఆరు మాసాలలో శిశువుకు విటమిన్ ఎ పదార్థం తల్లి పాలనుంచే లభిస్తుంది. ఒకవేళ పాలిచ్చే తల్లి పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లైతే బిడ్డలో విటమిన్ ఎ లోపం అత్యధికంగా ప్రమాద స్థితిలో ఉంటుంది.

ఆరోగ్యవంతమైన శిశువు మొదటి ఆరు నెలల వరకు రోజూ 302 యూనిట్ల విటమిన్ ఎ పదార్థాన్ని ఆహారంతో తీసుకోవాలి. అందులో 202 యూనిట్లు శరీరానికి అవసరం కాగా, మిగతాది నిల్వ ఉంటుంది. శిశు మరణాలకు ఎ విటమిన్ లోపం ముఖ్య కారణమని నిపుణులు భావిస్తున్నారు. ఇండోనేషియాకు చెందిన శాస్త్రవేత్తలు పుట్టిన మొదటి రోజునే శిశువులకు సరిపడినంత విటమిన్ ఎ డోసులిచ్చి శిశు మరణాలను 64 శాతానికి తగ్గించడం విశేషం. ఇది శిశువుల్లో నిమోనియా వంటి భయంకర వ్యాధులకు నిరోధక శక్తిని పెంపొందించడంలో తోడ్పడుతుంది.

విటమిన్ 'ఎ'కు సంబంధించిన కొన్ని విషయాలు:

1. మొదటి ఆరు నెల వరకు శిశువుకు విటమిన్ ఎ ప్రధానంగా తల్లి పాల ద్వారానే లభిస్తుంది. బిడ్డకు విటమిన్ ఎ తగు మోతాదులో అందించాలంటే తల్లికి గర్భిణిగా ఉన్న సమయంలో రోజూ 0.2 మిల్లి గ్రాములు, పాలిచ్చే రోజుల్లో 0.4 మిల్లీ గ్రాముల విటమిన్ సప్లిమెంట్లు అవసరముంటుంది.
2. కాలేయం, గుడ్డులోని పచ్చ సొన పాల ఉత్పత్తుల్లో కూడా విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఆకు కూరలు, క్యారెట్ వంటి కూరగాయల్లో ఎ విటమిన్ సమృద్ధిగా లభిస్తుంది.
3. ఆహారంలో ఉండే కెరోటినాయిడ్లు, ముఖ్యంగా ప్రో విటమిన్ ఎ గా ఉండే బి కెరోటిన్ పేగుల్లో విటమిన్-ఎ గా కాలేయంలో నిల్వ ఉంటుంది.
4. విటమిన్ ఎ కంటి చూపు మెరుగుపరుస్తుంది. ఇది మగవారిలో వీర్యం, ఆడవారిలో అండోత్పత్తితో పాటు పిండం ఎదుగుదలకు కూడా తోడ్పడుతుంది.
5. విటమిన్ ఎ లోపం కొన్ని రకాల చర్మ వ్యాధులతోపాటు, అంధత్వానికి దారి తీస్తుంది.

- సి. వనజ

దగ్గరున్నాయి. వచ్చే స్టేషన్‌లో అడిగి తీసుకుంటాను. అప్పుడు..."

సూటాయన ఏదో ఆలోచించి "ఏమీ అనుకోకండి. మా దగ్గర తాళం చేతులు చాలా వున్నాయి. మీరు ఏమీ అనుకోనంటే..." అని తాళం చేతులు సర్కిల్ యిన్స్‌పెక్టరుకిచ్చాడు. సర్కిల్ యిన్స్‌పెక్టరు బల్ల ఎక్కి తాళం ఎట్లాగో తీసి తెరిచిచూశాడు. మళ్లా తాళం వేసి తాళం చేతులు సూటాయనకిచ్చి భుజం తట్టాడు నవ్వుతూ. నా యెదురుగా వున్నాయనను చూసి "క్షమించాలి. మా డ్యూటీ. ఏమీ అనుకోకండి!" అన్నాడు.

"పరవాలేదు లెండి. కొంచెం మా గౌరవం కూడా..."

"ఏదో డ్యూటీ కదండీ వెధవది!" అంటూ అతని పక్కన కూర్చుని షేక్‌హాండ్ ఇచ్చాడు.

సూటాయన సర్కిల్ పక్కన కూర్చుని, "బండి గుంటూరు చేరటానికి యింకా ఐదు నిముషాలు పడుతుంది" అన్నాడు.

"అరె! వచ్చేది గుంటూరా?"

"ఏం, దిగాలా?"

"అవునండి."

రెండు నిముషాలు గడిచాయి. మా పెద్దమనిషి నవ్వుతో "మీ చెకింగ్ అయినట్లేనా?" అని ప్రశ్నించాడు.

సర్కిల్ "ఏదో మీ దయవల్ల!" అని మా పెద్దమనిషి జేబులో చెయ్యి పెట్టుకోవటం చూసి ఏమనుకున్నాడో దవడమీద చాచి కొట్టాడు.

మా పెద్దమనిషి తెల్లముఖం వేశాడు. పోలీసులు అతని చేతులు బిగించారు.

సర్కిల్ యింకో చెంపకూడా రుచిచూచి, "ఖూనీకోర్! శవాన్ని తప్పించేద్దామనుకున్నావ్? నీ గుండెల్లో నిద్ర పోతాం!" అని నాలుగు తన్నాడు.

నాకైతే స్పృహ లేదనే చెప్పాలి. మిగతావాళ్లూ శవాల్లా నిలబడ్డారు. ఆ అమ్మాయి జాడలేదు. బండి గుంటూరు ప్లాట్‌ఫారం మీద ఆగింది. పెట్టె అతని నెత్తిమీదే పెట్టి మోయించుకు తీసుకెళ్లారు. వాళ్లు వెళ్లిన కొద్దిసేపటికి నాకు స్పృహ కలిగింది. అతని చుట్టూ జనం మూగి నడుస్తున్నారు.

ఎంత మోసం! ఆ అమ్మాయి పత్తాయే లేదు! ఎట్లా ఎక్కిందో అట్లాగే దిగివుంటుంది. ఇంతకీ నా గీత బాగుంది. లేకపోతే ఆ అదృష్టం నాకే కలిగేదేమో! నర్సరావుపేట దాకా రామనామస్మరణ చేస్తూ కూర్చున్నా.